విధుల్లోకి అంగన్‌వాడీలు



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలకు సమ్మెబాట విరమించుకున్న సందర్భంగా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎంపీడీవో పేరు మీనా సీతారామయ్య పాల్గొని మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ పంచాయతీలో 46 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గత నెల 12 నుంచి చేపట్టిన సమ్మెబాట నుంచి విరమించుకుని మరలా విధుల్లోకి యధావిధిగా రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈసమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజరు కుప్పం శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

–శావల్యాపురం

ట్యాబ్‌ల పంపిణీ



మండలంలోని వెల్లటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు 2వ విడత పంపిణీలో భాగంగా ట్యాబ్‌లు మంగళవారం గ్రామసర్పంచ్ మైలా చిన వీరయ్య, ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే అల్లీషా అందజేశారు. పేద విద్యార్థులు అధికంగా ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు ద్వారా మౌలిక వసతులు కల్పించారన్నారు. ట్యాబ్‌లను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్నాథం, చంద్రజిత్‌యాదవ్, మాజీ సర్పంచ్ ఖజ్జాయం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– బొల్లాపల్లి

జగనన్న ఆరోగ్య సురక్ష



మండలంలోని ఎండుగుంపాలెం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్.ప్రసాద్‌నాయక్‌తో పాటూ చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రి వైద్య నిపుణులు సాయిసింధూష, సంఘవి పాల్గొని 378 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఎంపీపీ రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారాన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ జాకీర్‌హుస్సేన్, ఇన్‌చార్జి సర్పంచ్ గోరంట్ల కోటేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ అల్లడి రవికుమార్, ఎంఈవో ఆంజనేయులు పాల్గొన్నారు.

–నాదెండ్ల

ఓటర్ల దినోత్సవం



లింగంగుంట్ల శంకరభారతీపురం జెడ్పీ హైస్కూల్‌లో 'నేనే ఖచ్చితంగా ఓటు వేస్తాను' అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, వృకృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఓటు హక్కు ప్రాధాన్యతను పోటీల ద్వారా తెలియజేశారు. తమ తల్లిదండ్రులు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి కె.వేణుగోపాలరావు, ప్రధానోపాధ్యాయులు పార్వతి, జిల్లా సైన్స్ అధికారి ఏపీ మధుకుమార్, రీసోర్స్‌పర్సన్ ఎం.శివశంకర్, ఎస్.రమేష్, కోటేశ్వరి, ఫాతిమా పాల్గొన్నారు.

–నరసరావుపేట రూరల్

క్లుప్తంగా

జూనియర్ సివిల్ జడ్జిగా మహతి



వినుకొండ(నూజెండ్ల): స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తిగా మహతి బాధ్యతలు స్వీకరించారు. గతంలో న్యాయమూర్తిగా విధులు నిర్వహించిన యు.రామ్మోహన్ ప్ర మోషన్‌పై బదిలీపై వెళ్లగా నరసరావుపేట న్యాయమూర్తి ప్రవళిక ఇప్పటివరకు ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. నూతనంగా విధుల్లో చేరిన న్యాయమూర్తి మహతిని బార్ అసోసియేషన్ అధ్యక్షులు వీరాంజనేయచౌదరి, వైస్ ప్రెసిడెంట్ సీతారామాంజనేయులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

వేగంగా డ్రైయిన్ల నిర్మాణ పనులు

శావల్యాపురం: మండలంలోని పిచికలపాలెం గ్రామంలో జాతీయ ఉపాధి పథకం నిధులు రూ.10 లక్షల వ్యయంతో సీసీ డ్రెయిన్స్ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు పంచాయతీ రాజ్ ఏఈ కె.వెంకటేశ్వర స్వామి తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏఈ మాట్లాడుతూ గ్రామంలో 486 మీటర్ల మొర సీసీ డ్రైయిన్ల పనులతో పాటు 60 మీటర్ల సీసీ రోడ్డు పనులు పారదర్శకంగా జరుగుతున్నాయన్నారు. ఆయనతో పాటు సర్పంచ్ తిరివిది శివకుమారి తదితరులు ఉన్నారు.

నూతన వస్త్రాల వితరణ



వినుకొండ(నూజెండ్ల): విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో గల గుమ్మడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు నూతన వస్త్రాలు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకుడు భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు నారాయణరావు, ఎ.కోటేశ్వరరావు, రఘు, వై.వి.సుబ్బయ్య, రాము, ఎస్.నాగేంద్రుడు, ఎ.రామలింగేశ్వరరా వు, శేషయ్య, ఎం.వి.శర్మ తదితరులు పాల్గొన్నారు.

లింగంగుంట్ల-1లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం



నరసరావుపేట రూరల్: మండలంలోని లింగంగుంట్ల-1 సచివాలయం పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని 313 మందికి శిబిరంలో వైద్యులు పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఏడుగురు చిన్నారులు, 86 మంది వృద్ధులకు కంటి పరీక్షలు జరిపి కంటి సంబంధిత సమస్యలు ఉన్న వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కోటప్పకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ జోయల్ ప్రసాద్, డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ రాజ్యలక్ష్మీ, డాక్టర్ శ్రీనివాసరెడ్డి శిబిరంలో వైద్య సేవలు అందించారు. ఎంపీడీవో ఉసర్తి శ్రీనివాసరావు, ఈవోపీఆర్‌డీ కె.వి.శివప్రసాద్, సూపర్‌వైజర్ లోది రాజు, ఏఎస్ఎం చుండి సురేఖ, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితాల ప్రదర్శన

శావల్యాపురం: ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు నూతన ఓటర్ల జాబితా ప్రచురణ కార్యక్రమం మండలంలోని అన్నీ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు వేముల వెంకట నాగరాజు తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో 32 వేల 440 మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు-15 వేల 897, మహిళలు-16 వేల 542 మంది ఉన్నట్లు తెలిపారు. అత్యధికంగా మహిళలు ఓట్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే మండలంలో 34 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో నూతన ఓటర్ల జాబితాను గోడలపై సంబంధిత గ్రామాలకు చెందిన బీఎల్‌వోల పర్యవేక్షణలో అంటించినట్లు తెలిపారు. అర్హత కలిగిన ఉన్న వారందరికీ ఓటు హక్కు కల్పిస్తామన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉన్నయడల లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే ఎన్నికల కమిషనర్ ఆదేశాలు మేరకు సత్వరమే చర్యలు చేపట్టామన్నారు. ఫాం-7 తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన వారిపై కేసులు నమోదు రోజుల వ్యవధిలో చేయడానికి తగిన ఆధారాలతో రంగం సిద్ధం చేశామన్నారు. ఆయనతో పాటు డిప్యూటీ తహసీల్దారు పేరిసోముల నాసరయ్య, వీఆర్వో ఆర్.రాధ, వీరవల్లి నాగ సంతోష లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేపు రొంపిచర్ల మండల పరిషత్ సమావేశం

రొంపిచర్ల: మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 25వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎండీవో కె. మాథ్యు బాబు మంగళవారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, అధ్యక్షుల వారి అనుమతితో ఇతర అంశాలను చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి మండల పరిషత్ గౌరవ సభ్యులు, మండల అధికారులు విధిగా హాజరు కావాలన్నారు.

శావల్యాపురం నుంచి జాతీయస్థాయికి...

పేదరికం వారిరువురి లక్ష్యానికి అడ్డుకా లేకపోయింది. ఉన్న అవకాశాలను తమకు అనుకూలంగా మలుచుకుని.. నిత్యమూ శిక్షణ తీసుకుంటూ మండల స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు చేరుకున్నారు. నేడు బాల్‌బ్యాడ్మింటన్‌లో తమకంటూ ఓ స్థానాన్ని ఏర్పరచుకునేందుకు తపనపడుతున్నారు శావల్యాపురానికి చెందిన ఇద్దరు యువ క్రీడాకారిణులు. లక్ష్యసాధనలో దూసుకుపోతున్న వీరిద్దరిని పలువురు అభినందిస్తున్నారు.

- బాల్ బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతున్న ఇరువురు బాలికలు
- శావల్యాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు మంచి గుర్తింపు



బాలికలను అభినందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు (ఫైల్)

శావల్యాపురం: ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఇరువురు విద్యార్థినులు బాల్‌బ్యాడ్మింటన్‌లో సత్తాచాటుతున్నారు. ఏకంగా జాతీయస్థాయికి చేరుకుని ఇటు తల్లిదండ్రులకు-అటు ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకువస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలం కేంద్రానికి చెందిన ఇరువురు విద్యార్థినులు ఆకుమళ్ళ సమీరా, వేముల దివ్యలు ప్రాథమిక స్థాయి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. అయితే వారిరువురికీ బాల్‌బ్యాడ్మింటన్‌పై ఆసక్తి ఉన్న విషయాన్ని ఉపాధ్యాయులు, తల్లితండ్రులు గుర్తించారు. ప్రతిరోజు వీరువురికి తర్ఫీదు ఇవ్వడంతో అంచెలంచెలుగా ఎదగి మండల, జిల్లాస్థాయిలు దాటి నేడు జాతీయస్థాయికి చేరి సత్తాచాటుతున్నారు. మండలంలోని శానంపూడి గ్రామానికి చెందిన ఆకుమళ్ళ సమీరా ప్రస్తుతం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. పదోవ తరగతిలోనూ మంచి మార్కులు సాధించి అందరి మన్ననలు పొందింది. సమీరా తల్లిదండ్రులు సభాని-ఖాశింబి దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు. నిరుపేద కుటుంబం. రెక్కాడితే కాని డొక్కాడని జీవితాలు. ప్రస్తుతం ప్రభుత్వ సహకారంతో సమీరాను చదవిస్తున్నారు. సీనియర్ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా విభాగంలో రాష్ట్రస్థాయిలో 10 సార్లు బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనగా నాలుగుసార్లు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఇటీవల మహారాష్ట్రలో గచ్చిరోలీ క్రీడా ప్రాంగణంలో జరిగిన జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో పాల్గొని మూడవ స్థానం సాధించింది. వేముల దివ్య స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదోవ తరగతి చదువుతోంది. సబ్ జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాపోటీల్లో ఏడుసార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటింది. అక్కడ పతకాలు సాధించి రెండుసార్లు జాతీయ జట్టుకు సైతం ఎంపికైంది. ప్రాథమిక దశ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించింది. వేముల ఆనందరావు దంపతులకు దివ్య మూడవ సంతానం. వీరిదీ నిరుపేద కుటుంబమే. తల్లిదండ్రులు, గురువుల సహకారం.. ప్రోత్సాహం వల్లే తానీస్థాయికి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇరువురు బాలికలను ప్రత్యేకంగా అభినందించారు. ఇంతకంటే గుర్తింపు ఇంకేమి ఉంటుందంటూ వేదికపై ప్రశంసల జల్లు కురిపించారు. భవిష్యత్‌లో విద్య పరంగా ఆర్థికంగా తమవంతు సహకారం అందిస్తామని వారిరువురికీ ఆయన భరోసా ఇచ్చారు.

శుభపరిణామం



జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలు తమ సత్తా చూపటం చాలా సంతోషంగా ఉంది. సమాజాభివృద్ధిలో బాలికలు విద్యతో పాటు క్రీడల్లో రాణించటం మంచి శుభాపరిణామం. ఇలాంటి వారిని ప్రోత్సహించటం ద్వారా మట్టిలో అణిముత్యాలను వెలికితీయటానికి దోహదపడతాయి. ప్రభుత్వ పరంగా ఆర్థికంగా అన్నీ విధాలుగా తనవంతు సహకారం నిరంతరం అందిస్తా. గత ప్రభుత్వ పాఠశాలలను పోల్చుకుంటే ప్రస్తుతం కార్పొరేటు పాఠశాలలకు ధీటుగా మెరుగైన ఫలితాలు సాధించటం ప్రభుత్వ తీరుకు నిదర్శనం.

–బొల్లా బ్రహ్మనాయుడు, ఎమ్మెల్యే, వినుకొండ

బాలికలను ప్రోత్సహించాలి



క్రీడాల్లో బాలురతో పాటు బాలికలు వివక్ష లేకుండా సమాజంలో సమానంగా ఉంచి ప్రోత్సహించటం ద్వారా ఉన్నత చదువులకు ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి. శావల్యాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఎనిమిది మంది బాలికలు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఇదే పాఠశాల్లో చదువుకున్న ముక్కపాటి లిఖత క్రీడా మంచి ప్రతిభ చూపటంతో పాటు నాలుగుసార్లు జాతీయ పోటీల్లో పాల్గొనటం ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ (చెన్నై) క్రీడా కోటలో సీటు సాధించి బీటెక్ మూడోవ సంవత్సరం చదువుతోంది. గత ఏడాది క్రీడాకోటలో పారెళ్ళ హర్షతకు ట్రీబుల్ ఐటీ సీటు కూడా దక్కించుకుంది.

–రాగుల రాధాకృష్ణమూర్తి, పీడీ, శావల్యాపురం

వైఎస్సార్ ఆసరాతో లబ్ధి

వైఎస్సార్ క్రాంతి పథకం ఏరియా కోఆర్డినేటరు కె.హనుమా నాయక్

శావల్యాపురం: వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నియోజకవర్గంలో 4475 స్వయ సహాయక మహిళా సంఘాలు ఉండగా 43 వేల 434 మంది లబ్ధిదారులకు నాల్గవ విడత ఆసరా రుణ మాఫీ నగదు రూ.30కోట్ల51 లక్షలు లబ్ధి చేకూరుతుందని వైఎస్సార్ క్రాంతి పథకం ఏరియా కోఆర్డినేటరు కె.హనుమా నాయక్ తెలిపారు. మంగళవారం స్థానిక రైతుభరోసా కేంద్రంలో వైఎస్సార్ ఆసరా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి నాల్గవ విడత ప్రారంభోత్సవం కార్యక్రమం సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు గ్రామసమాఖ్య ప్రతినిధులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండలంలో 706 గ్రూపులు ఉండగా 6892 మహిళా సభ్యులకు నాల్గవ విడత రుణమాఫీ నిమి త్తం రూ. 5 కోట్ల 51 లక్షలు, నూజెండ్ల మండలంలో 876 గ్రూపులకు గాను 8639 మంది మహిళలకు రూ.5 కోట్ల 33 లక్షలు నగదు ప్రభుత్వం లబ్ధిదా రులు వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు. ఈపూరు మండలంలో 777 మహి ళా గ్రూపులు ఉండగా 7215 మంది సభ్యులకు రూ. 6 కోట్ల 16 లక్షల, బొల్లాపల్లి మండలం 774 గ్రూపులు ఉండగా 7740 మంది సభ్యులకు రూ. 5 కోట్ల 27 లక్షలు, వినుకొండ రూరల్ 669 గ్రూపులు ఉండగా 6485 మంది సభ్యులకు రూ. 3 కోట్ల 89 లక్షలు, వినుకొండ అర్బన్‌లో 673 గ్రూపులకు గాను 6339 మంది మహిళా సభ్యులకు రూ.4 కోట్ల 34 లక్షలు నగదు ప్రభుత్వం నేరుగా పారదర్శకంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దారు వేముల వెంకట నాగరాజు, ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, ఏపీయం జి.వాసు బాబు, సీసీలు రమాదేవి, బేబిరాణి, ఖాజావలీ పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో..

బొల్లాపల్లి: మండలంలో వైఎస్సార్ ఆసరా పథకంలో పలు మహిళ పొదుపు సంఘాలకు లబ్ధి చేకూరినట్లు ఏపీఎం పీవీ రంగారెడ్డి తెలిపారు. వెల్లటూరు రైతు భరోసా కేంద్రంలో ఆసరా పథకం ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. నాల్గోవిడత ఆసరా పథకం మంగళవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారని తెలియజేశారు.

అమరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్



నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజేష్‌నాయుడు

చిలకలూరిపేట: అమరుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చెప్పారు. స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, యడ్లపాడు మండల అధ్యక్షుడు గంటా శంకర్, నాయకులు తాళ్ల అంజిరెడ్డి, సింగారెడ్డి కోటిరెడ్డి, విడదల హరినాథ్, నన్నెబోయిన శ్రీనివాసరావు, మైలా రాజేష్, బురదగుంట ప్రసన్న, మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ యూసుఫ్‌అలీ, పార్వతీదేవి పాల్గొన్నారు.

మంచినీటి చెరువులను నింపాలి

చిలకలూరిపేట: మంచినీటి చెరువులను సాగర్ జలాలతో యుద్ధప్రాతిపదికన నింపేలా జాగ్రత్తలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చెప్పారు. కోటప్పకొండ వద్ద ఉన్న ఆఫ్‌టేక్ చాంబర్‌కు 10 ఆర్ మేజర్ ద్వారా సాగర్ జలాలు చేరుతున్న నేపథ్యంలో ఎన్ఎస్‌పీ, మున్సిపల్ అధికారులతో కలసి నీటి లభ్యతను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లెల రాజేష్ నాయుడు మాట్లాడుతూ రెండు రోజు లు మాత్రమే సాగర్ నీటి విడదల కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో ర్యాపిడ్ ఫిల్లింగ్ ద్వారా పట్టణానికి మంచినీరు సరఫరా చేసే రెండు చెరువులను సాధ్యమైనంత మేర నింపేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం నీటిని తాగు నీటి అవసరాలకు విడదల చేస్తున్న నేపథ్యంలో నీటిని ఇతర అవసరాలకు ఉపయోగించకుండా కాల్వపై కాపాలా పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌పీ ఈఈ మల్లిఖార్జునరావు, డీఈఈ ఉమాశంకర్, ఏఈఈ వి శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈఈ సీహెచ్ శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

కనపర్రుకు పోటెత్తిన భక్తులు

వైభవంగా మరియ జోజప్ప చర్చి వేడుకలు



విద్యుత్‌దీపాలంకరణలో ఆర్‌సీఎం చర్చి

నాదెండ్ల: కనపర్రు గ్రామంలోని పునీత మరియ జోజప్ప చర్చిలో కల్యాణ నిశ్చితార్థ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆర్‌సీఎం చర్చి నిర్మించి 126 వసంతాలు పూర్తయిన సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమానికి ముట్లూరు విచారణ గురువు ఫాదర్ తోమస్ హాజరయ్యారు. స్థానిక విచారణ గురువు పగడాల చిన్నప్ప ఆధ్వర్యంలో ఉదయం సమిష్టి దివ్య పూజాబలి నిర్వహించారు. కానుకలు, కొవ్వొత్తులు సమర్పించారు. రాత్రి తేరు ఊరేగింపుతో పాటూ యువత బాణాసంచా కాలుస్తూ తీన్‌మార్ వాయిద్యాలతో సందడి చేశారు. చర్చిని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతివంతుడైన యోసేపు కన్యయైన మరియను భార్యగా స్వీకరించిన గుర్తుగా ప్రతి ఏటా కల్యాణ నిశ్చితార్థం నిర్వహించటం సంతోషకరమన్నారు. గ్రామంలో అనేక మంది గురువులు, కన్యకా స్త్రీలు ఉండి ఆధ్యాత్మిక, సామాజిక సేవలందిస్తున్నారన్నారు. ఆధ్యాత్మికమైన దాంపత్య జీవితానికి భక్తుల విశ్వాసం పొందుతున్నారన్నారు. ప్రతిఏటా జనవరి 23న జరుగుతున్న కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి దేశవిదేశాలు, వ్యాపార, వృత్తులు, ఉద్యోగాల్లో ఉన్న వారంతా హాజరుకావటంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు రెండు భారీ విద్యుత్‌ప్రభలు ఏర్పాటు చేశారు. చిలకలూరిపేట సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చర్చిని సందర్శించి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటూ సర్పంచ్ పెరుమాళ్ళపల్లి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, బొల్లెద్దు చిన్నా, ఎంపీటీసీ పచ్చవ సీతారామయ్య, గణపవరం సొసైటీ అధ్యక్షుడు మంగు ఏడుకొండలు, నాయకులు గాలి బుచ్చయ్య, వెంగలరాయులు, అల్లడి రవికుమార్, సుధీర్, కిషోర్ పాల్గొన్నారు.

నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

నరసరావుపేట రూరల్: నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఈనెల 24వ తేదీ బుధవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ కన్వీనర్ ఝాన్సీరాణి తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లు నియోజకర్గస్థాయి పోటీల్లో పాల్గొంటాయని వివరించారు. పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభిస్తారని, లింగంగుంట్ల శంకరభారతీపురం జెడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో పోటీలు జరుగుతాయని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో విజయం సాధించిన జట్లకు నగదు బహుమతులు అందజేస్తారని పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. పోటీలను నిర్వహించే క్రీడా ప్రాంగణాన్ని ఈవోపీఆర్‌డీ కె.వి. శివప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సిద్ధం చేశారు.

ప్రత్యేక పూజలు

వినుకొండ(నూజెండ్ల): శ్రీ అయోధ్య క్షేత్ర బాలరాముని ప్రతిష్ఠను పురస్కరించుకుని పట్టణంలోని ఇందిరానగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేతి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ సీతారామలక్ష్మణ హనుమాన్ సమేత ఉత్సవ మూర్తులకు విశేష అలంకరణలు, అర్చనలు నిర్వహించారు. ఆవరణలో నేలపై పూలతో, దీపాలతో జైశ్రీరామ్ వ్యాక్యాన్ని అలంకరించి పారాయణం చేశారు. అనంతరం స్వామివార్లను ఆలయం చుట్టూ ఊరేగింపు నిర్వహించారు.

కొనసాగిన వైద్యపరీక్షలు



నాదెండ్ల: కనపర్రులో బుధవారం మూడో రోజు కావూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. 63 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. గ్రామంలో విషజ్వరాలు ప్రబలిన నేపథ్యంలో ఇరువురికీ ర్యాపిడ్ టెస్టులు, మరో ఇరువురికి డెంగ్యూ టెస్టులు నిర్వహించారు. గ్రామంలో బుధవారం చర్చి వార్షికోత్సవం సందర్భంగా ఇతర గ్రామాల నుంచి భక్తులు వచ్చినందున క్యాంపు నిర్వహించి వైద్యపరీక్షలు విస్తృతం చేశారు. పంచాయతీ కార్యదర్శి జీఎల్ కాంతారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. క్యాంపును జిల్లా మలేరియా అధికారి రవీంద్రరత్నాకర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శివశంకర్, శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్ రత్నబాబు, నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు, ఆశాలు ఉన్నారు.

నేడు యడ్లపాడు మండల సమావేశం

యడ్లపాడు: మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వై హనుమారెడ్డి తెలిపారు. ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే మండలంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, అలాగే ఎంపీపీ అనుమతితో ఇతరఅంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు.

అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో నిందితుడ్ని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో సీఐ నయనతార మంగళవారం తెలిపారు. మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్నా సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. అక్కడ 15 బాటిళ్ల మద్యం కలిగి ఉన్న యంపరాల శ్రీనివాసరావును అరెస్ట్ చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

విధుల్లోకి చేరిన అంగన్‌వాడీలు

రొంపిచర్ల : మండలంలో ఉన్న 77 అంగన్‌వాడీ కేంద్రాలు మంగళవారం పనిచేశాయి. ఇప్పటి వరకు అంగన్‌వాడీ ఆయాలు, కార్యకర్తలు సమ్మెలో ఉన్నారు. అయితే సమ్మె ప్రారంభించిన కొన్ని రోజులకు 59 అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఆయాలు, కార్యకర్తలు సమ్మె విరమించి విధుల్లో చేరగా మరో 18 సెంటర్ల వారు సమ్మెలోనే ఉన్నారు. అయితే సమ్మె విరమించటంతో ఇప్పటి వరకు ఆ కేంద్రాలు బాధ్యతలు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది నుండి అంగన్‌వాడీలు బాధ్యతలు తీసుకున్నారు. ఈ మేరకు అంగన్‌వాడీ అధికారులు, సూపర్‌వైజర్‌లు శశీదేవి, తదితరులు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.

విజయ్ భాస్కర్ సేవలు ప్రశంసనీయం




విజయ్‌భాస్కర్‌ను సత్కరిస్తున్న ఎస్సై నాగలక్ష్మి

వినుకొండ(నూజెండ్ల): స్థానిక ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టరు) రాచగోల్ల విజయ్ భాస్కర్ సాధారణ బదిలీపై నెల్లూరు పట్టణానికి వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎస్ఈబీ కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు పాటు వివాదాలు ఫిర్యాదులకు తావులేకుండా అందరి సహకారంతో తన విధులు బాధ్యతగా నిర్వహించానన్నారు. నాటు సారా తయారీ లేకుండా ఉక్కుపాదం మోపామన్నారు. అనంతరం ఎస్సై నాగలక్ష్మి సహచర సిబ్బంది పూల మాలలు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి ఆయన సేవలు కొనియాడారు.


నూతన సీఐగా షేక్ అబ్దుల్ జలీల్

నూతన ఎస్ఈబీ ఇన్‌స్పెక్టరుగా కనిగిరి నుంచి షేక్ అబ్దుల్ జలీల్ నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నెట్‌బాల్ పోటీలకు ఏఎంజీ విద్యార్థులు



టి జాన్‌ఫ్రెడ్డి పాల్



పి నిఖిల్‌రెడ్డి

చిలకలూరిపేట: ఏపీ నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల ఒంగోలులో రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఏఎంజీ హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న టి.జాన్‌ఫ్రెడ్డి పాల్ మార్టిన్, పి.నిఖిల్ రెడ్డి పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఇరువురు విద్యార్థులు ఈ నెల 25 నుంచి 29 వరకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో నిర్వహించే జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలలో రాష్ట్రజట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి, ఉమ్మడి గుంటూరు జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఏఎంజీ హైస్కూల్ హెచ్‌ఎం కె.కృపాదానం అభినందించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



చిలకలూరిపేటటౌన్: పట్టణంలోని ఆర్‌వీఎస్ సీవీఎస్ హైస్కూల్‌లో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో క్విజ్‌లో గణపవరం జెడ్పీ హెచ్‌ఎస్ స్కూల్ మొదటి బహుమతి, చిరుమామిళ్ల జెడ్పీపాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. డ్రాయింగ్‌లో బొప్పూడి జెడ్పీహైస్కూల్ విద్యార్థిని భారతి ప్రథమ బహుమతి, మాస్టర్ మైండ్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థిని సంజన ద్వితీయ బహుమతి సాధించారు. వక్తృత్వ పోటీల్లో బొప్పూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని జి మౌనిక ప్రథమ బహుమతి, కావూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎం. హేమ గాయత్రి ద్వితీయ బహుమతి సాధించారు. వ్యాసరచన పోటీల్లో గణపవరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని షేక్ షహీనా బేగం ప్రథమ బహుమతి, చిరుమామిళ్ల జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని వి.అనూష ద్వితీయ బహుమతి సాధించారు. కార్యక్రమంలో ఎంఈవో కె.లక్ష్మి, ఆర్‌వీఎస్ సీవీఎస్ హైస్కూల్ హెచ్‌ఎం ఉప్పలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.